తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
07 మే 2026
పేజీలు : 8
Follow :

# టాస్క్ శిక్షణతో కార్పొరేట్ ఉద్యోగాల వేట

## నిరుద్యోగులకు మంత్రి భరోసా





# ప్లాస్టిక్ ఇవ్వండి.. టిఫిన్ బాక్స్ తీసుకెళ్ళండి!

### గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్

### ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలి

**కామారెడ్డి ప్రతినిధి మే 06 (జనంసాక్షి )**

**కామారెడ్డి జిల్లా** తాడ్వాయి మండలం లోని ఏంద్రి యల్ గ్రామంలో ప్లాస్టిక్ సేకరణకు నూతన విధానంపై జిల్లా కలెక్టర్ ప్రశంసలుగ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణలో భాగంగా గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. బుధవారం తాడ్వాయి మండలం ఏండ్రియల్ గ్రామం లో పర్యటించారు. కిలో ప్లాస్టిక్ సేకరించి అందజేసిన వారికి టిఫిన్ బాక్స్‌లను బహుమతిగా అందించే విధానం ప్రజల్లో మంచి స్పందన తెచ్చిపెడుతోందని తెలిపారు. ఈ పద్ధతి ద్వారా గ్రామ ప్రజలు పెద్దఎత్తున ప్లాస్టిక్ సేకరణలో పాల్గొంటుండటం అభినంద నీయమని పేర్కొన్నారు. ప్లాస్టిక్ భూమిలో కలిసిపోకుండా, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా గ్రామ స్థాయిలో తీసుకుంటున్న చర్యలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌తో పాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులను అభినందించారు. అన్ని గ్రామాల్లో ఇదే తరహా వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే వేసవి దృష్ట్యా అన్ని గ్రామాల్లో చలివేంద్రాల ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డి.ఎల్.పి.ఓ., ఎంపీడీవో, , ఎమ్మార్వో, హౌసింగ్ డిఈ, ఎంఈఓ, వ్యవసాయ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు ఎక్కడా ఆగకూడదు

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



3లో



## కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను పెంచాలి

○రైస్ మిల్లుల్లో ధాన్యం వేగంగా అన్ లోడింగ్ చేయాలి ○హమాలీల సంఖ్య పెంచాలి:కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలన

7లో

# రైతుల సేవకు పున:రంకితమవుతా..!

### ○ప్రభుత్వ ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించిన పిఏసి చైర్మన్, పాలకవర్గం

### ○మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని, ( జనంసాక్షి ) :**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పదవి అవకాశం ఉన్నంత వరకు రైతుల సేవకు పున:రంకితం అవుతానని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. బుధవారం సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కొత్త శ్రీనివాస్ డైరెక్టర్లతో కలిసి పర్సన్ ఇంచార్జిగా బాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంఘ పర్సన్ ఇంచార్జి కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. మళ్లీ వచ్చిన పదవి అవకాశంతో రైతుల సేవే పరమావధిగా పని చేస్తామని స్పష్టం చేశారు. అయితే గతంలోనే సింగిల్ విండో పాలకవర్గాల గడువు తేది14.02.2025తో ముగిసి పోయిన అనంతరం 24.02.2025 న రాష్ట్ర ప్రభుత్వం పాలకవర్గాల గడువును 6 నెలలు పొడిగించిందని అన్నారు. మొదటిసారి ఇచ్చిన గడువు ముగియడంతో తిరిగి 03.09.2025న మరో 6 నెలలు గడువును పొడిగిస్తూ 2వ సారి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ గడువు ముగియకముందే అర్ధాంతరంగా పాలకవర్గాలను 19.12.2025 రద్దు చేసిందని అన్నారు. పాలకవర్గాల పొడిగింపుపై హైకోర్టులో దావా వేయగా, పాలకవర్గాలను తిరిగి యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు తాము పర్సన్ ఇన్ చార్జీలుగా బాధ్యతలు స్వీకరించాలని

మిగతా 7లో

## రామగుండం నవ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### రామగుండం శాసనసభ్యులు రాజురాకూర్

**గోదావరిఖని, జనంసాక్షి :**



రామగుండం నవ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంఎల్ఏ. ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పిలుపు నిచ్చారు. వార్డు సందర్శనలో భాగంగా బుధవారం 31 వ డివిజన్ భీముని పట్నం, ఆటో నగర్‌లో నగర మేయర్ మహంకాళి స్వామితో కలిసి పర్యటించారు. ఈ సంధర్బం గా ఆయన మాట్లాడుతూ నవ నిర్మాణంలో భాగనీగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. గత కొన్ని రోజులుగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టడం అభినందనీయమని అన్నారు. గత 20 ఏళ్లుగా కాలువల్లో పూడిక తీయకపోవడంతో వర్షాకాలంలో వరద నీరు ఇళ్ళలోకి వస్తున్నదని అన్నారు. కాలువలో చెత్త వేయడం మానుకోవాలని అన్నారు. ఇంటిని ఉంచుకున్నంత పరిశుభ్రంగా పరిసరాలను కూడా ఉంచుకోవాలని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. మురికివాడ రహితంగా నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ సంధర్బంగా డివిజన్ లోని మేజర్ కాలువలలో యంత్రాలు, .మనుషులతో పూడిక తొలగించి శుభ్రం చేశారు. కాలువల్లో పెరిగిని చెట్ల పొదలను తొలగించారు. స్థానిక కార్పొరేటర్ షాహెదా ఆసిఫ్ పాషా, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్ ఇ గురువీర, టి పి ఎస్ నవీన్, డి.ఇ షాబాజ్ , ఎ ఇ లు జమీల్, తేజస్విని , సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను

**ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**రుద్రంగి మే 6 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో రుద్రంగి మండల కేంద్రానికి చెందిన ధర్నా రెడ్డి కుమారుని వివాహము బుధవారం జరిగింది. ఇట్టి వివాహానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్,స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శు భాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట రుద్రంగి గ్రామ సర్పంచ్ గండి నారాయణ, ఉప సర్పంచ్ మాడిశెట్టి అవిలాష్, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, ఎర్రం గంగ నరసయ్య, ధర్నా మల్లేశం,గడ్డం స్వామి, శేఖర్, చిన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

## సింగిల్ విండో చైర్మన్‌గా

**యాదగిరి రావు బాధ్యతల స్వీకరణ**



**ముత్తారం మే 06(జనంసాక్షి)** న్యాయపోరాటంలో విజయం సాధించిన హైకోర్టు వెలువరించిన కీలక ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల సింగిల్ విండో చైర్మన్ గాఅల్లాడి యాదగిరిరావు మంగళవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరదించుతూ పాత పాలక వర్గాన్నే కొనసాగించాలని కోర్టు స్పష్టం చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.పిఏసిఎస్ కార్యాలయానికి చేరుకున్న యాదగిరి రవికి అనుచరులు సిబ్బంది,స్వాగతం పలికారు. ఆయనతో పాటు పాలకవర్గ సభ్యులు (డైరెక్టర్లు) కూడా తమ పదవీ బాధ్యతలను స్వీకరించారు.గతంలో పాలకవర్గం రద్దు పై వివాదం నెలకొనగా,పాత పాలకవర్గానికి అనుకూలంగా హైకోర్టు తీర్పునిచ్చింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం అయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధి కోసం తమ పాలకవర్గం అంకితభావంతో పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ పరిణామం స్థానిక సహకార రంగ రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. తమపై నమ్మకంతో తీర్పునిచ్చిన న్యాయస్థానానికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కార్యాలయంలో రైతులతో బ్యాంకు అధికారుల సమావేశం



**రుద్రంగి మే 6 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో ప్రజా పాలనలో భాగంగా రైతులకు బ్యాంక్ అధికారుల సమావేశం నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి అధ్యక్షతన ఇట్టి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి స్థానిక బ్యాంకు అధికారులు మాట్లాడుతూ... రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మార్కెట్ యార్డులలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు.అలాగే రైతులకు సకాలంలో ఎప్పటికప్పుడు రుణాలు అందజేసి,పెట్టుబడి సహాయం చేస్తామని రైతులు ఎక్కువగా దిగుబడి వచ్చే పంటలను పండించి అధికారయం పొందాలని స్థానిక బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి సత్యనారాయణ,సర్పంచ్, గండి నారాయణ,మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, స్థానిక బ్యాంకు మేనజర్ లు సాయి,రిజవాన్,మారుతి,స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ మడేలేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట

**హాజరైన కొండూరి సర్పంచ్ బాలరాజు గౌడ్**



**గంభీరావుపేట మే 06(జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో శ్రీ శ్రీ మడలేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం రజక సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు కార్యక్రమాలు స్వామి వారికి విగ్రహ ప్రతిష్ట బోనాలు స్వామివారి కళ్యాణం వేద పండితుల నాగరాజ్ శర్మ నేతృత్వంలో కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కళ్యాణానికి రజక కుల బాంధవులు పాల్గొని స్వామి వారికి మంగళారతులు కర్ణ కానుకలు ఒడిబియ్యం సమర్పించి స్వామివారికి మొక్కులు చెల్లించారు ఇట్టి కళ్యాణానికి నాస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్రావు. గ్రామ సర్పంచ్ బాలరాజు గౌడ్ విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం వారికి ఆలయ కమిటీ సభ్యులు శాలువలతో సత్కరించారు వారితోపాటు పలువురు నేతలు నాయకులు పాల్గొన్నారు అనంతరం రజక సంఘం సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు రజక సంఘం కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**రుద్రంగి మే 6( జనం సాక్షి)** మానాల గ్రామానికి చెందిన చాకలి శంకర్ అకాల మరణం చెందడం పట్ల పలువురు నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.శంకర్ మరణంతో ఆయన కుటుంబ సభ్యులను బుధవారం స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పరామర్శించి, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. పరామర్శించిన వారిలో భూక్యా లక్ష్మణ్ రిటైర్డ్ ఏ.డి.ఈ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తూమ్ జలపతి, అడ్డ బోర్ సర్పంచ్ మంజుల రాజు,నాయకులు గంగా రెడ్డి, గుగులోత్ రఘు, జక్కు మోహన్, తిక్క భూమన్న, జెమ్లా నాయక్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మృతి చెదిన శంకర్ కుటుంబానికి అండగా ఉంటామని,శంకర్ మరణం గ్రామానికి,వారి కుటుంబానికి తీరని లోటని అన్ని విధాలా ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.భూక్యా లక్ష్మణ్ నాయక్ రిటైర్డ్ ఏ.డి.ఈ ఆర్థిక సాయం అందించారు.

## ఎస్ఆర్ఆర్ కళాశాల ఎజెఎ కోడింగ్ ట్యూటర్ మధ్య ఎంఓయూ



**కరీంనగర్ టౌన్, మే 6 ( జనం సాక్షి)** ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ ఢ సైన్స్ (స్వయం ప్రతిపత్తి) కళాశాల, కరీంనగర్, ఎ జె ఎ కోడింగ్ ట్యూటర్ మధ్య పరస్పర అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణతో పాటు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించి ఉపాధి దిశగా దారితీసే కార్యక్రమాలు చేపడతామని కళాశాల ప్రిన్సిపాల్ కలువకుంట రామకృష్ణ, సంస్థ సి.ఓ.ఓ ప్రశాంత్ కుమార్ సురభి తెలిపారు. మూడు సంవత్సరాల పాటు అమల్లో ఉండే ఈ ఎంఓయూ ద్వారా విద్యార్థుల్లో ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కలువకుంట రామకృష్ణ, టీఎస్‌కేసీ కోఆర్డినేటర్ డా. బి. సతీష్ కుమార్, కెరీర్ గైడెన్స్ కోఆర్డినేటర్ కనపర్తి సుధాకర్, సంస్థ ప్రతినిధులు ప్రశాంత్ కుమార్ సురభి, సంతోష్ చక్రవర్తి, అలాగే అధ్యాపకులు ఆర్. రామకృష్ణ, కట్టా వేణు, కే. ప్రేమచంద్, సి. హెచ్. వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## పెళ్లికి ముందే భరోసా

### మాట నిలబెట్టుకున్న సర్దార్ రవీందర్ సింగ్



**కరీంనగర్ టౌన్ మే 6 ( జనం సాక్షి)** ఎన్నికల్లో ఇచ్చిన హామీని కార్యరూపంలో చూపిస్తూ 58వ డివిజన్ కార్పొరేటర్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ మరోసారి తన ప్రత్యేకతను చాటిచెప్పారు. ప్రజలకు దగ్గరగా ఉండే నాయకుడిగా పేరొందిన ఆయన, పెళ్లికి ముందే ఆడబిడ్డ ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి మానవీయతను ప్రదర్శించారు. 58వ డివిజన్‌కు చెందిన సుజాత--త్యాగరాజు దంపతుల కుమార్తె ప్రణీత వివాహం మే 13న జరగనున్న సందర్భంగా, ముందుగానే తన నివాసానికి ఆహ్వానించి సతీమణి గోల్డీ బల్బీర్ కౌర్‌తో కలిసి ఆశీర్వదించారు. ఇచ్చిన మాట ప్రకారం రూ. 25,000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా వధూవరులతో ఆప్యాయంగా మాట్లాడిన ఆయన, వారి భవిష్యత్తు సుఖసంతోషాలతో నిండాలని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యుల సమస్యలను తెలుసుకుని ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. "ప్రజల విశ్వాసమే నాకు బలం. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకోవడం నా బాధ్యత" అని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. స్థానికులు మాట్లాడుతూ, పెళ్లికి ముందే స్వయంగా వెళ్లి సహాయం చేయడం అరుదైన విషయం అని, ఇది నిజమైన ప్రజా నాయకత్వానికి నిదర్శనమని ప్రశంసించారు.

## ప్రజా పాలన పేరుతో రైతులను నట్టేట ముంచుతున్న రాష్ట్ర ప్రభుత్వం



**ముత్తారం మే 06(జనంసాక్షి)** ప్రజా పాలన ప్రగతి పథంలో ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతున్నారని ముత్తారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి ఆరోపించారు బుధవారం మండలంలోని ఓడెడ్ తన స్వగృహంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి పథం పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ అధికారులు ఏం అభివృద్ధి చేశారని గ్రామాలలో పర్యటిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజా పాలనలో రైతుల ఇబ్బందులు కనపడడం లేదా రైతులకు పంట సాయం లేదు. ఎరువులకు ఇబ్బందులే కొనుగోలు కేంద్రాల లో ఇబ్బందులతో సతమౌతున్నారని ఆరోపించారు.యూరియా వాడకాన్ని తగ్గించాలని సేశీద్రియ సేద్యం చేయాలని ప్రకటిస్తున్న ప్రభుత్వం ఇప్పటివరకు జీలుగా పెసర జనుము విత్తనాలు అందుబాటులో లేవని ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ మొదలవుతుందని అయినకుండా రైతులు సేంద్రియ వ్యవసాయశీ చేయాలంటే విత్తనాలు అందుబాటులో ఉండాలని కాని సంబంధిత అధికారులు విత్తనాలకు నిధులు కేటాయించకుండా మాట దాటవేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టాస్క్ శిక్షణతో కార్పొరేట్ ఉద్యోగాల వేట

## నిరుద్యోగులకు మంత్రి భరోసా

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

○ యువత నైపుణ్యాభివృద్ధి ద్వారానే ఉపాధి సాధ్యం○ టాస్క్, ఏటీసీ, స్కిల్ యూనివర్సిటీ ద్వారా ఆధునిక నైపుణ్యాల పెంపు○ మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు -- 4 వేల ఉద్యోగ అవకాశాలు○ పెద్దపల్లిలో టాస్క్ ద్వారా శిక్షణ పొందిన 261 మంది మల్టీనేషనల్ కంపెనీల్లో ఉద్యోగాలు○ డీఈఈటీ ద్వారా యువతకు ఉద్యోగ అనుసంధానం -- నమోదు కావాలని సూచన○ పెద్దపల్లిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్. చింతకుంట విజయ రమణారావు ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి,మే 06(జనంసాక్షి) : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశగా మెగా జాబ్ మేళా నిర్వహిస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.బుధవారం పెద్దపల్లి పట్టణంలోని వెంకట పద్మ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్‌లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి దుదిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ నాలెడ్జ్ సెంటర్లు ఉండగా, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా పెద్దపల్లిలో టాస్క్ (టాస్క్) రీజినల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో టాస్క్ ద్వారా శిక్షణ పొందిన అనేక మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందగా, 261 మంది ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీల్లో ఉపాధి పొందినట్లు పేర్కొన్నారు.నైపుణ్యాలు ఉంటేనే ఉద్యోగాలు లభిస్తాయని, మంత్రి, ఎమ్మెల్యేల పట్ల గౌరవం ఉన్నప్పటికీ యువతకు తగిన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు రావని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్,ఎంసీఏ, ఎంఏ మ్యాథ్స్, ఎంఏ ఫిజిక్స్ వంటి విద్యార్హతలు ఉన్నా పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు లేకపోతే ఉద్యోగాలు సాధ్యం కాదని యువత గుర్తుంచుకోవాలని సూచించారు.ఈ రోజు నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 77 కంపెనీలు పాల్గొని 4 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి ముందుకు వచ్చాయని, అయితే 1500 మంది మాత్రమే షార్ట్‌లిస్ట్ అయ్యారని తెలిపారు. గోల్డ్ మెడలిస్ట్‌లు అయినా సరే సాఫ్ట్ స్కిల్స్, ప్రెజెంటేషన్ స్కిల్స్ లేకపోతే పరిశ్రమలకు పనికిరావని పేర్కొన్నారు. యువతకు తగిన నైపుణ్యాలు కల్పించేందుకు స్కిల్ యూనివర్సిటీ, ఏటీసీ సెంటర్లు, టాస్క్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు పేర్కొంటూ, ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి అవకాశాలు పెంచేందుకు భారీ పెట్టుబడులను



తీసుకువస్తున్నామని తెలిపారు. నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలనుకునే పెద్దపల్లి యువతకు స్కిల్ యూనివర్సిటీలో అవకాశాలు కల్పించి ఉపాధి కల్పించడం తన బాధ్యత అని మంత్రి హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన డిజిటల్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ డిట్) దేశంలోనే ప్రత్యేకమైన వేదికగా ఉందని, ఇందులో నమోదు చేసుకుంటే అభ్యర్థుల నైపుణ్యాలను విశ్లేషించి తగిన పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ వేదికలో నమోదు కావాలని సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రూప్ పరీక్షలను సక్రమంగా నిర్వహించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. యువత నూతన సాంకేతికతలను ఆచరించి తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచిస్తూ, యువత సంక్షేమం కోసం ప్రతి నిమిషం పనిచేసే ప్రభుత్వం ఇదేనని పేర్కొన్నారు.పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ,లి తెలంగాణ ఏర్పడిన తర్వాత నిరుద్యోగ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తామని బీఆర్ఎస్ హామీ ఇచ్చినా అమలు కాలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు ఒక లక్ష ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం సాంకేతిక రంగంలో వేగంగా మార్పులు జరుగుతున్నాయని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి కొత్త అవకాశాలు వస్తున్నాయని పేర్కొన్నారు. విద్య, పరిశ్రమల అవసరాలు, ఉద్యోగ నైపుణ్యాల మధ్య సరిపోలిక సాధించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, టాస్క్ (టాస్క్) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్నామని, ప్రతి విద్యార్థి, నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న టాస్క్, ఏటీసీ వంటి వనరులను సద్వినియోగం చేసుకుని మంచి వేతనంతో కూడిన ఉద్యోగాలను సాధించాలన్నారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ,లి రెండు సంవత్సరాల క్రితం పెద్దపల్లిలో టాస్క్ (టాస్క్) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టాస్క్ ద్వారా శిక్షణ పొందిన 261 మంది యువత ప్రస్తుతం ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీల్లో అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందారని చెప్పారు. అలాగే పెద్దపల్లిలో వీ-హబ్ (వీహెచ్అబ్) ను కూడా ఏర్పాటు చేసి, స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూలి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళాను పరిశ్రమల శాఖ, టాస్క్ సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. 77 కంపెనీల వరకు మెగా జాబ్ మేళాలో రిజిస్టర్ కావడం జరిగిందని, ఐటీ, బిపిఓ, మార్కెటింగ్, ఉత్పత్తి రంగం వంటి వివిధ రంగాలలోని కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తున్నారని కలెక్టర్ తెలిపారు.నేడు జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో 1200 మంది విద్యార్థులు షార్ట్ లిస్ట్ కావడం జరిగిందని, 647 మళ్లీ యువతకు అపాయింట్మెంట్ ఆర్డర్లు సిద్ధం చేశామని అన్నారు. అగ్ని వీర్, పోలీస్ ఉద్యోగుల ఎంపికలో ఆసక్తిగల నిరుద్యోగ యువతకు పెద్దపల్లి జిల్లాలో ప్రత్యేకంగా అవసరమైన శిక్షణ కార్యక్రమాలను అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మెగా జాబ్ మేళాను సమర్ధవంతంగా నిర్వహించడంలో సహకరించిన డీఈఈటి, టాస్క్, ఐటీ శాఖ అధికారులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,లి గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, కొంతమంది ఆత్మహత్యలకు కూడా పాల్పడిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.యువత సంక్షేమంతోనే “తెలంగాణ రైజింగ్” సాధ్యమవుతుందని, యువతకు మంచి భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదని, బీఆర్ఎస్ కూడా అనేక హామీలు ఇచ్చినా అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అనేక కంపెనీలను తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు.రామగుండం ప్రాంతంలో సుమారు 30 వేల మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారని, అక్కడ కూడా మెగా జాబ్ మేళాను నిర్వహించాలని మంత్రి గారిని కోరారు. సింగరేణి, ఎన్‌టీపీసీ వంటి సంస్థలు, ప్రభుత్వం కలిసి రామగుండంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు,నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు ఎక్కడా ఆగకూడదు

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**- చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు**

**- తడిసిన ధాన్యాన్ని తిరస్కరించవద్దు**

**- టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్**

పెద్దపల్లి,మే 06(జనంసాక్షి) : జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు ఎక్కడా ఆగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ధాన్యం కొనుగోళ్లు, వర్షాల ప్రభావంపై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జిల్లాలో రైతుల వద్ద ఉన్న చివరి గింజ వరకు ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించవద్దని, ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ఆ ధాన్యాన్ని బాయిల్డ్ మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయడానికి ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు తెలిపారు. కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షిస్తూ ఎక్కడా ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, తడిసిన ధాన్యాన్ని ఎండబెట్టి సమీప పీపీసీ కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తగినంత తార్పాలిన్‌లు అందుబాటులో ఉన్నాయని, రైతులు వాటిని వినియోగించుకోవాలని అన్నారు.రైతులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండగా ఉంటుందని, ప్రతి ధాన్య గింజ కొనుగోలు చేయబడుతుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు.ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో డిసిఓ శ్రీ మాల,డీఎం సివిల్ సప్లై శ్రీకాంత్,డీఎస్ఓ శ్రీనాథ్, డి ఎం ఓ ప్రవీణ్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షం బీభత్సం
# తీవ్రంగా నష్టపోయిన రైతులు



**ముత్తారం మే 06(జనంసాక్షి)** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలో అకాల వర్షం వల్ల రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది.మంగళవారం రాత్రి కురిసిన వర్షం,ఈదురు గాలులతో మండల వ్యాప్తంగా వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి. ముఖ్యంగా వరి ధాన్యం తడిసి రైతులు ఆందోళన చెందుతున్నారు. కోత పూర్తి చేసి ఎండబెట్టేందుకు కళాల వద్ద నిల్వ చేసిన ధాన్యం వర్షానికి తడవడంతో నాణ్యత దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది.అంతేకాకుండా రాత్రి ఈదురు గాలులతో కురిసిన వర్షానికి ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన వరి ధాన్యం వర్షానికి ధారకు కొట్టుకుపోయి కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయాయి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు.ఈ పరిణామాలపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ,ప్రభుత్వం వెంటనే నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు ప్రభావిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని అంచనా వేసి చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో
# ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమం



**గంభీరావుపేట మే 06(జనం సాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రజా పాలన ప్రగతి నివేదిక లో భాగంగా బుధవారం రోజు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతు వారం కార్యక్రమం నిర్వహించారు అందులో భాగంగా ముఖ్య అతిథులుగా నాఫ్స్కబ్ చైర్మన్ కొండూరి రవీందర్రావు గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్ హాజరై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యొక్క ప్రాముఖ్యతను వివరించారు, రైతులకు ముఖ్యంగా ప్రాథమిక వ్యవసాయ సంఘం అన్ని విధాల తోడ్పాటు అవుతుందని, తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక సంఘ పాలకవర్గం బ్యాంక్ మేనేజర్ వ్యవసాయ అధికారి మండల రైతులు నాయకులు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## బాధ్యతలు చేపట్టిన కల్దుర్కి సహకార సంఘం చైర్మన్



**బోధన్, మే 6 ( జనంసాక్షి ) :** తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం సహకార సంఘాలకు పర్సన్ ఇంచార్జీలుగా ఉన్న ప్రత్యేక అధికారులను బాధ్యతల నుంచి తొలగిస్తూ పాత పాలక వర్గానికే బాధ్యతలు అప్పగించాలని కోర్టు నిర్ణయం ప్రకారం బుధవారం కల్దుర్కి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గింజుపల్లి శరత్ బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాలక వర్గం, సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాస్ చారి, పీఐసీ జి. అరుణ్ కుమార్, స్థానిక రైతు నాయకులు జె. గణపతి రెడ్డి, కుమ్మన్ పల్లి సర్పంచ్ శీలం మహేందర్ రెడ్డి, సిద్ధాపూర్ సర్పంచ్ కె. గంగాసాగర్ విఠల్, ఖండ్ గావ్ సర్పంచ్ హంచుగూడె సునీత, శుభం, మాజీ సర్పంచ్ లు లాలయ్య, శ్యామ్ రావు, అశోక్ పటేల్, బి. మారుతీరావు పటేల్, గ్రామ పెద్దలు ఏం. జైవంత్ రావ్, నీలకంట్ పటేల్, డైరెక్టర్లు ప్రకాష్ పటేల్, మాధవ్ రావు, పర్వయ్య, రఘునాథ్ రావు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తుకు బాటలు వేసిన మెగా జాబ్ మేళా

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, జనంసాక్షి :** పెద్దపల్లి జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుతో కలిసి కార్యక్రమాన్ని సందర్శించి, యువతకు లభిస్తున్న ఉద్యోగావకాశాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామణ రావు, ఎంపీ వంశీ,జిల్లా గ్రంథాలయ చైర్మన్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేషన్ కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని, కొంతమంది ఆత్మహత్యలకు కూడా పాల్పడిన పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయడంతో పాటు ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. యువత సంక్షేమంతోనే "తెలంగాణ రైజింగ్" సాధ్యమవుతుందని, యువతకు మంచి భవిష్యత్తు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదని, బీఆర్ఎస్ కూడా అనేక హామీలు ఇచ్చినా అమలు చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అనేక కంపెనీలను తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. రామగుండం ప్రాంతంలో సుమారు 30 వేల మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారని, అక్కడ కూడా మెగా జాబ్ మేళాను నిర్వహించాలని మంత్రిని కోరారు. సింగరేణి, ఎన్టీపీసీ వంటి సంస్థలు, ప్రభుత్వం కలిసి రామగుండంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు..

## బోధన్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో
# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం



**బోధన్, మే 6 ( జనంసాక్షి ) :** నిజామాబాద్ జిల్లా బోధన్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశంను బుధవారం మార్కెట్ కమిటీ సమావేశం హాలులో నిర్వహించారు. వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధి లక్ష్యంగా ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చ జరిగింది. రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలను వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. మధ్యవర్తులపై ఆధారపడకుండా, నేరుగా మార్కెట్ యార్డులు మరియు ఆన్‌లైన్ వేదికల ద్వారా విక్రయాలు చేపట్టాలని తెలియజేశారు. అలాగే బ్యాంకుల ద్వారా దీర్ఘకాలిక రుణాలను పొందే సదుపాయాలపై అవగాహన కల్పించారు. రైతులు సరైన ప్రణాళికతో రుణాలు తీసుకుని వ్యవసాయాన్ని ఆధునికీకరించుకోవాలని, సబ్సిడీ పథకాలను ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు కీలక సూచనలు అందించారు. పంటల విభిన్నీకరణ, సాంకేతిక పద్ధతుల వినియోగం, నీటి సంరక్షణ వంటి అంశాలపై రైతులను అవగాహన కల్పించారు. రైతుల సమస్యలను తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారం కల్పించేందుకు అధికారులు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇల్తెపు శంకర్, మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈఓలు, ఆదర్శ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేయాలని
# ఎంపీడీవోకు వినతిపత్రం అందించిన సర్పంచులు



**ఎడపల్లి, మే 6 ( జనంసాక్షి ) :** కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధులను వెంటనే మంజూరు చేయాలని లేకుంటే ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవడం జరుగుతుందని ఎడపల్లి సర్పంచ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రామచందర్ స్పష్టం చేశారు. బుధవారం మేడిపల్లి మండలంలోని కొంతమంది సర్పంచులు 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలని కోరుతూ ఎడపల్లి ఎంపీడీవో శంకర్ నాయక్ వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రామచందర్ మాట్లాడుతూ, పల్లె సీమలే దేశానికి వెన్నెముఖ అని పేర్కొన్న మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజపేయి మాటలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులను కేటాయించడం జరిగిందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 15 వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం నిలుపు చేసి పంచాయితీలను ఇబ్బంది పెడుతూ కాలం గడుపుతోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడంతోపాటు 24 గంటల్లో సమస్య పరిష్కారం కాకుంటే ఆమరణ నిరాహార దీక్షకు వెళ్లేందుకు సైతం సిద్ధంగా ఉన్నామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబం సర్పంచ్ గోపీ ప్రవంతి సుమన్, దుబ్బాతండా సర్పంచ్ మంగ్య నాయక్, తానాకలాన్ సర్పంచ్ గెంటె అలేఖ్య శ్రీనివాస్, నెహ్రూనగర్ సర్పంచ్ ముస్కాన్, ఉప సర్పంచ్ ఇమ్రాన్ ఖాన్, వడ్డాపల్లి సర్పంచ్ కొమ్మటి సత్యం, బ్రాహ్మణపల్లి సర్పంచ్ హనుమంతు, ధర్మారం సర్పంచ్ సుండు కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల కార్యదర్శుల సంఘం
# జిల్లా అధ్యక్షుడు బాబాను సన్మానించిన గ్రామస్తులు



బోధన్, మే 6 ( జనంసాక్షి ) : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా బోధన్ మండలం పెంటాకలాన్ సహకార సంఘం కార్యదర్శి బాబా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం సహకార సంఘం పరిధిలోని గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు సహకార సంఘం కార్యదర్శి బాబాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ దొనకంటి రాజారెడ్డి, వైస్ చైర్మన్ శివ, పెగడాపల్లి సర్పంచ్ మద్ది రచన సుదర్శన్, లంగ్డాపూర్ సర్పంచ్ శోభారాణి పద్మాకర్, మంద నాగరాజు, మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ సాయిలు, మాజీ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి, నాయకులు పోతారెడ్డి, రామయ్య, సాయిలు, కృష్ణారెడ్డి, భూమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







### చిగురుమామిడిలో ఘనంగా పూర్వ విద్యార్థుల

# అపూర్వ సమ్మేళనం

**37సంవత్సరాలకు ఒకే చోట కలుసుకున్న 50మంది చిన్ననాటి మిత్రులు..**

**సహపంక్తి భోజనాలు చేసి ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపిన విద్యార్థులు**

**చిగురుమామిడి మే06(జనంసాక్షి):**
మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1988-1989వ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని బుధవారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న వివిధ గ్రామాలకు చెందిన చిన్ననాటి మిత్రులు దాదాపు 50మంది సోషల్ మీడియా వేదికగా కలుసుకొని సమావేశం అయ్యారు.37సంవత్సరాల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయాయి.గత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని రోజంతా ఆడుతూ పాడుతూ సంతోషంగా గడిపారు.గడచిన రోజులను,కుటుంబ పరిస్థితులను, జీవనోపాధిని గురించి ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు.బిజీ బిజీ జీవితంలోను ఒక పిలుపుతో అందరూ ఒకే చోట కలవడంతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది.నాడు చదువు చెప్పిన గురువులను పిలిపించుకొని వారికి శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అందరూ కలిసి ఒకే చోట సాహపక్తి భోజనాలు చేసి ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు.సంతోషంలోనే కాదు ఎవరికి ఎలాంటి ఆపద వచ్చిన తోచిన సహాయం అందజేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.చిగురుమామిడి ఆర్ఐగా ఇటీవల పనిచేసిన పూదరి రాజు గౌడ్ తమ బ్యాచ్ లో ఉండటం గర్వంగా ఉందని తోటి స్నేహితులు చెప్పారు.ఈ కార్యక్రమంలో గురువులు లక్ష్మీనారాయణ,పన్యాల భూపతిరెడ్డి,భూపతి నరసింహారెడ్డి,రాజేశం,పూర్వ విద్యార్థులు గొల్లపల్లి సదాచారి,కరీంనగర్ ఆర్ఐ పూదరి రాజు,చకిలం శ్రీనివాస్,కొమ్మెర మల్లారెడ్డి, మెరుగు శ్రీనివాస్,మకుటం సంపత్,జెట్టి రాజు,నిరుమాళ్ళ శ్రీనివాస్,పన్యాల శ్యాంసుందర్ రెడ్డి,ఎనగందుల కొమరయ్య, చంద్రకళ,శోభ,అమూల్య,లక్ష్మి తిరుమల రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



### తుప్డాల్ లో స్వీయ గణన 100 శాతం పూర్తి

**పెద్ద కొడప్గల్ 06 మే (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండలంలోని తుప్డాల్ గ్రామంలో 100 శాతం స్వీయ గణన పూర్తి అయినట్లు తహసిల్దార్ రాజశేఖర్ తెలిపారు. బుధవారం తుప్డాల్ లో స్వీయ గణన గురించి గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు స్వీయ గణన పై పూర్తి అవగాహన కల్పించి, సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజశేఖర్, ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా శ్యామప్ప

**పెద్ద కొడప్గల్ మే 06 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా శ్యామప్ప ని నియమిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంగళవారం తెలిపింది. తనపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి, అధిష్టానానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శామప్ప తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పక్షపాతి

**○ రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దుష్టి సారించాలి ○ రైతును మరింత బలోపేతం చేసేందుకు రైతు వారోత్సవాలు**

**○ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు**

**పెద్దపల్లి,మే 06(జనంసాక్షి) :**
ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో బుధవారం నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతులను ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహిస్తున్నరని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. గతంలో పెసర్లు, జొన్నలు, కందులు వంటి పంటలు పండించిన రైతులు ఇప్పుడు ఎక్కువగా వరి పంటపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. ఇది రైతులకు లాభదాయకం కాదని, పంట మార్పిడి చేపట్టి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని, భూమి సారాన్ని కాపాడేందుకు యూరియా వినియోగాన్ని తగ్గించాలని, పంట అవశేషాలను కాల్చడం మానుకోవాలని సూచించారు. మన నియోజకవర్గంలో కొంతమంది రైతులు ఎకరానికి రూ.1 లక్ష నుండి రూ.1.5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరే అన్న వారు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం చేస్తున్న పనులను చూసి, సంక్షేమ పథకాలు చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని, ప్రస్తుతం ఆయిల్ ఫాం కు మంచి డిమాండ్ ఉందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో రైసుమిల్లర్లను, అధికారులను ఒప్పించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కిలో కటింగ్ కూడా లేకుండా కొనుగోళ్లు జరిపిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పది నుంచి పదిహేను కిలోల కటింగ్లు చేస్తూ మిల్లర్లు, ప్రజాప్రతినిదులు కుమ్మక్కయ్యారన్నారు. ఆ సమయంలోను తాను రైతుల పక్షాన పోరాడడం జరిగిందన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఉత్పత్తి చేసిన పంటలను అమ్ముకోవటానికి వస్తే వారిని వంచించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తాను రైతు పక్షపాతినని, రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తనకు నేరుగా తెలియజేస్తే పరిష్కారం చేయడం జరుగుతోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు, మార్కెట్




చైర్మన్, డైరెక్టర్లు మరియు పెద్దపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మరియు పలు గ్రామాల సర్పంచ్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సింగిల్ విండో చైర్మన్ గా తిరిగి బాధ్యతలు స్వీకరించిన శ్రీగిరి శ్రీనివాస్

**సుల్తానాబాద్,మే 06(జనంసాక్షి) :**
ప్రభుత్వం సింగిల్ విండో పాలక వర్గాలను తిరిగి బాధ్యతలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేయడంతో బుధవారం సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షునిగా శ్రీగిరి శ్రీనివాస్, డైరెక్టర్లు,బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సంఘ పర్సన్ ఇన్చార్జి ఎన్ వెంకటేశ్వర్లు సంఘ సీఈవో బూర్గ సంతోష్, అభినందనలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పాల్గొన్నారు.

## చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ గా జంగా వెంకటరమణారెడ్డి బాధ్యతల స్వీకరణ

**రైతుల అభివృద్ధి,సంఘం బలోపేతం కోసం మరింత కృషి చేస్తామని వెల్లడి..**

**చిగురుమామిడి మే06(జనంసాక్షి):**
రైతుల సంక్షేమం,సహకార సంఘం అభివృద్దే లక్ష్యంగా తమకు మరోసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు వెళ్తామని చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు.బుధవారం చిగురు మామిడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) చైర్మన్ గా జంగా వెంకటరమణారెడ్డి, డైరెక్టర్లు బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు మరోసారి సేవ చేసేందుకు అవకాశం రావడం సంతోషంగా ఉందని, రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అంకితభావంతో సేవలను అందిస్తామని తెలిపారు. గత పాలకవర్గమే తిరిగి బాధ్యతలు తీసుకోవాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో చైర్మన్ తోపాటు పాలకవర్గ సభ్యులమంతా



మరోసారి బాధ్యతలు స్వీకరిం చడం జరిగిందని రమణారెడ్డి వివరించారు. కొనుగోలు సెంటర్ల వద్ద ఉన్న వరి ధాన్యాన్ని మిలర్లకు తరలించేలా తమ వంతు కృషి చేస్తామని చెప్పారు.బాధ్యతలు స్వీక రించిన సందర్భంగా జంగా వెంకట రమణారెడ్డిని పలువురు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కరివేద మహేందర్ రెడ్డి,చిట్టుమల్ల శ్రీనివాస్,అందె స్వామి, పోతరవేణి శ్రీనివాస్ యాదవ్,ముద్రకోల రాజయ్య,కూతురు రవీందర్ రెడ్డి,డైరెక్టర్లు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడవద్దు అండగా ఉంటాం

- ప్రమాదం జరిగిన స్థలం పరిశీలన,రైతులను ఆదుకోవాలని అధికారులకు సూచన..
- రైతు ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి కష్టం రానివ్వం.. ❑కన్నీటి పర్యంతమైన రైతులను ఓదార్చిన ప్రణవ్ బాబు..

**జమ్మికుంట, మే 6 (జనం సాక్షి):** రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందు ఉంటుందని వావిలాల నుండి వంతడుపుల వెళ్ళే రహదారిలో మంగళవారం జరిగిన ప్రమాదం తెలిసిన వెంటనే అధికారులను రైతులను ఆదుకోవాలని ఆదేశించామని హుజు రాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ అన్నారు.బుధవారం ప్రమాదం జరిగిన ప్రదేశానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి రైతులతో మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాలను,పంట నష్ట పోయిన తీరును రైతుల ను అడిగి తెలుసుకున్నారు. రైతు లు కంటతడి పెట్టగా వారిని ప్రణవ్ ఓదార్చారు. ఇది పూర్తిగా రైతు ప్రభుత్వమని రైతులు అధైర్యపడవద్దని అండగా ఉంటామని హామీ ఇచ్చారు.అధికారులకు ఫోన్ చేసి త్వరితగతిన నష్ట పరిహారం అందేలాగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వావిలాల గ్రామ సర్పంచ్ అర్జున్,తనుగుల గ్రామ సర్పంచ్ కిరణ్,వార్డ్ సభ్యులు,మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు మొలుగూరి సదయ్య, డైరెక్టర్లు, మండల,పట్టణ అధ్యక్షులు పరశురామ్, రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సజ్జు,సీనియర్ నాయకులు దేశిని కోటి,రాకేష్ రెడ్డి,సాయిని రవి,పూరేళ్ళ రాకేష్,పొనగంటి మధు, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.





## ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థులకు ఘన సన్మానం

**కథలాపూర్, మే 6(జన సాక్షి)** కథలాపూర్ మండలంలోని భూషణరావుపేట గ్రామంలో పాఠశాలలోని విద్యార్థులు 500 మార్కులు సాధించి కథలాపూర్ మండలానికి మూడవ ర్యాంకు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి భూషణరావుపేట గ్రామానికి చెందిన కూన శ్రీహిత మరియు ఇతర విద్యార్థులను గ్రామ పాలకవర్గం సర్పంచి బద్దం మహేందర్,మార్కుపేడ్ మాజీ చైర్మన్ లో లోక బాపురెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం గ్రామ సచివాలయం ముందట ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ప్రైవేటు సంస్థ విద్య కంటే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులపై శ్రద్ధ చూపించి విద్యార్థులు మంచి మార్కులు సాధించడానికి ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేశారు.



## ఉపాధి హామీ హుషారు?

### కూలీల చెమట రైతు పొలాలకు వరం

**సిరికొండ, మే 6 (జనంసాక్షి):** సిరికొండ మండలం చిన్నవాల్గొట్ గ్రామంలో ఉపాధి హామీ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. వేసవి ఎండలు తీవ్రంగా ఉండటంతో కూలీలు తెల్లవారుజామునే పనులకు హాజరవుతూ కష్టపడి పని చేస్తున్నారు. ఉదయం చల్లని వాతావరణాన్ని వినియోగించుకుంటూ పనులు పూర్తిచేసేలా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామంలో ప్రతిరోజూ సుమారు 60 మంది కూలీలు పనులకు హాజరవుతున్నారు. ప్రభుత్వం కల్పించిన ఉపాధి అవకాశంతో గ్రామీణ కార్మికులకు ఉపాధి లభిస్తూ కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతోంది. పనులలో భాగంగా తవ్విన మట్టిని రైతులు తమ తమ ట్రాక్టర్ల ద్వారా పంట పొలాలకు తరలించుకుంటున్నారు. దీంతో ఒకవైపు ఉపాధి కలుగుతుండగా, మరోవైపు రైతులకు కూడా ఉపయోగం కలుగుతోంది.రైతులు మాట్లాడుతూ, ఈ విధంగా తీసుకువస్తున్న మట్టి పొలాల్లో పోసుకుంటే మంచి ఎరువులా పనిచేస్తుందని తెలిపారు. అలాగే ఈ మట్టితో పొలం గట్లు బలపడటానికి కూడా ఎంతో ఉపయోగ పడుతుందని చెప్పారు. దీనివల్ల పంటలకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఉదయం వేళల్లోనే పనులు నిర్వహించేలా సూచనలు ఇవ్వడం కూలీలకు ఉపశమనం కలిగిస్తోంది. గ్రామంలో ఉపాధి హామీ పనులు ఇలాగే కొనసాగాలని కూలీలు, రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సైక్లింగ్ ఆరోగ్య సాధనం

- సైక్లింగ్ క్రీడలతో జాతీయ అంతర్జాతీయ అవకాశాలు..
- తెలంగాణ సైకిలింగ్ అసోసియేషన్ అబ్జర్వర్ వేణు గోపాల్..




**గోదావరిఖని, జనంసాక్షి :** సైక్లింగ్ మంచి ఆరోగ్య సాధనం...సైక్లింగ్ చేయడం మూలంగా గుండె సమస్యలు దూరం అవుతాయని తెలంగాణ రాష్ట్ర సైకిలింగ్ అసోసియేషన్ అబ్జర్వర్ సురభి వేణు గోపాల్ అన్నారు. బుధవారం రామగుండం ఎన్టీపీసీ శ్రీమయు గ్రాండ్ లో పెద్దపల్లి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సైక్లింగ్ చేయడం ద్వారా మన శరీరంలోని ప్రతి అవయవం ఉత్తేజంగా పనిచేస్తుందన్నారు. మంచి ఆరోగ్యంతో పాటు సైక్లింగ్ చేయడం వల్ల గుండె పనితీరు మెరుగు మరింత అద్భుతంగా పనిచేస్తుందన్నారు. సైకిల్ వాడటం పర్యావరణ కలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు. ప్రతి ఒక్కరు సైక్లింగ్ చేయడం అలవాటుగా మార్చుకోవాలి తెలిపారు. సైక్లింగ్ ఆరోగ్యంతో పాటు జాతీయ అంతర్జాతీయ సైక్లింగ్ క్రీడ పోటీల్లో పాల్గొనవచ్చున్నారు.

**పెద్దపల్లి సైక్లింగ్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక..**

పెద్దపల్లి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులుగా అసంపెల్లి వాసు, ప్రధాన కార్యదర్శి గా తగరపు శంకర్ ఉపాధ్యక్షులుగా అంబంటి సంతోష్ రావు, కొమురోజు శ్రీనివాస్, టి. రాజ్ కుమార్, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ సహజ రాజేందర్, జూపల్లి తిరుమలరావు, కొయ్యడ శ్రీనివాస్ యాదవ్, కోశాధికారిగా గడ్డం శ్యామ్ కుమార్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బైరం సతీష్, లీగల్ అడ్వైజర్ గా సంజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా మల్లెమేన కరాటే శ్రీనివాస్, అబ్బ రమేష్, టి. శ్రీ వర్షిత, బోయపోతు రాము, దేవేందర్ పెనుగొండ, పోయిల సాగర్ ,పసునూటి చందు, మంథని నాగరాజు, నరేందర్ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో క్రీడాకారులు సుద్దాల శ్రీనివాస్, సందీప్, హకీం, సతీష్, రవి కిరణ్,చారి, శ్రీనివాస్, రాజేందర్, మధు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ గంగారెడ్డి



**కమ్మర్పల్లి మే 06 (జనంసాక్షి)** మండలం లోని హాసకొత్తూరు గ్రామంలో నాలుగు కుల సంఘ భవనా లకు ప్రహరీ గోడ నిర్మాణా నికి నిధులు కావాలని మాజీ రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి కోరగా వెంటనే స్పందించి 16 లక్షల రూపాయలు మంజూరు చేశారని సర్పంచ్ తెలిపారు.బుధవారం రోజున పనులను గ్రామ సర్పంచ్ రేవతి నలిమేలా గంగారెడ్డి కుల సంఘ సభ్యులతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కుల సంఘ సభ్యులు ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మాజీ రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగు మనోహర్ వార్డ్ సభ్యులు కుందేటి శ్రీనివాస్,పెద్ది సృజన్,కనక నర్సయ్య, మాజీ ఎంపీటీసీ సత్య నారాయణ గౌడ్,పెద్ది గంగాధర్,పెద్ది నారాయణ మండపల్లి మహేందర్,వేంపల్లి దశ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రజెండా ఏఐటియుసి పై అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి

- గుమ్మడి కుమారస్వామి వ్యాఖ్యలు సరికావు..
- దళితులను అగ్ర భాగాన నిలిపిందే ఎర్రజెండా..
- సిపిఐ నగర కార్యదర్శి కనకరాజ్..




**గోదావరిఖని, జనంసాక్షి :** ఎర్రజెండా ఏఐటియుసి పై అబద్ధపు ప్రచారాలు ఇకనైనా మానుకోకుంటె సహించేది లేదని, ఏఐటియుసి పై గుమ్మడి కుమారస్వామి చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని, దీనిని సిపిఐ నగర సమితి తీవ్రంగా ఖండిస్తుందని సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజ్ పేర్కొన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ప్రెస్ మీట్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సిపిఐ, ఏఐటియుసి లు దళితులకు సముచిత స్థానం కల్పించకుండా అవమాన పరుస్తున్నాయని కుమారస్వామి చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని, ఏఐటియుసి మాజీ అధ్యక్షులు వై.గట్టయ్య ను, మద్దెల దినేష్ లను బయటకు వెళ్ళగొట్టారని పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు. ఎవరో రాసిన పాటకు ఏఐటియుసి కి ఆపాదించి అబద్ధపు ప్రచారాలు చేయడం సరైంది కాదని, ఆ పాట పై పోలీసులు తగు విచారణ జరిపి దోషుల పై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా దళితులకు సముచిత స్థానం కల్పించిన ఘనత సిపిఐ, ఏఐటియుసి లదని ఆయన అన్నారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ ప్రజా సంఘాల నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, ఎం.ఎ.గౌస్, తొడుపునూరి రమేశ్ కుమార్, ఉప్పులేటి తిరుపతి, గొడిశల నరేశ్, నంది నరేశ్, రేణుకుంట్ల ప్రీతం, ఆసాల నవీన్, పడాల కనకరాజు, రాజయ్య పుల్లూరి రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో..

## ఏ ఈ డిపి కోర్సులు కీలకపాత్ర పోషిస్తున్నాయి

### ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ జై కిషన్ ఓజా..

**గోదావరిఖని. జనంసాక్షి:**
తెలంగాణలో ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో ఏఈ డిపి కోర్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ జై కిషన్ ఓజా తెలిపారు. డిపి కోర్సు లు అయిన బి.కం ఈ కామర్స్, బికం బి . కం బి ఎఫ్ సి ఐ, బి ఎస్ ఎస్ సి హెల్త్ కేర్ మేనేజ్మెంట్ ప్రోత్సహిస్తూ అతను ఈ విషయాన్ని వెల్లడించారు.ప్రతి సంవత్సరం ఉద్యోగ మార్కెట్‌లోకి పెద్ద సంఖ్యలో గ్రాడ్యుయేట్లు ప్రవేశిస్తుండడంతో, పరిశ్రమలకు అనుగుణమైన నైపుణ్యాల అవసరం తెలంగాణలో మరింత పెరిగింది. అకాడమిక్ విద్య మరియు పరిశ్రమ అవసరాల మధ్య ఉన్న ఖాళీని తగ్గించేందుకు అప్రెంటిషిప్ ఎంవైడెడ్ డిగ్రీ ప్రోగ్రాం (ఏ ఈ డి పి) కోర్సులు ఒక ముఖ్యమైన కార్యక్రమంగా ఎదుగుతున్నాయి.చాలామంది విద్యార్థులు ఉన్నత విద్య పూర్తి చేసినప్పటికీ, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఇంటర్వ్యూ సిద్ధత, ఉద్యోగ స్థలంలో ప్రవర్తనా విధానం వంటి ప్రాక్టికల్ స్కిల్స్ లో లోపం ఉండటం వల్ల వారి ఉద్యోగ అవకాశాలు ప్రభావితమవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఏఈడి పి;కోర్సులు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, ఉద్యోగానికి అనుకూలమైన శిక్షణను అందిస్తున్నాయి. బిఎఫ్‌సిఐ, ఏఈడిపి ప్రోగ్రామ్ ద్వారా బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి కీలక రంగాలపై పరిజ్ఞానం కల్పించబడుతోంది. దీని ద్వారా విద్యార్థులు ఎంట్రీ–లెవల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్నారు. విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్స్, రిజ్యూమ్ తయారీ, ఇంటర్వ్యూ శిక్షణ వంటి అంశాల్లో సహాయం అందించబడుతుంది, ఇది ప్లేస్‌మెంట్ అవకాశాలను గణనీయంగా పెంచుతోంది.గ్రామీణ ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టబడుతోంది. ఉద్యోగ మార్కెట్‌పై అవగాహన తక్కువగా ఉన్న ఈ విద్యార్థులు ఈ కామస్ బి ఎఫ్ సి ఐ వంటి కోర్సులను ఎంచుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకొని,బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగాల్లో సమర్థంగా పోటీ చేయగలుగుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు, నైపుణ్యాభివృద్ధి సంస్థలు ఈ కార్యక్రమాలను చురుకుగా అమలు చేస్తున్నాయి. దీని ద్వారా నైపుణ్యాలున్న కార్మిక శక్తి అభివృద్ధికి తోడ్పడుతోంది.ప్రాక్టికల్ లెర్నింగ్ మరియు ఉపాధిపై దృష్టి సారించిన ఏ ఈ డి పి కోర్సులు, విద్య, ఉపాధి మధ్య కీలకమైన వారధిగా మారుతూ, విద్యార్థుల వ్యక్తిగత కెరీర్ అభివృద్ధికి మాత్రమే కాకుండా, తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా మద్దతు ఇస్తున్నాయి.



## ఘనంగా బీరయ్య కళ్యాణ మహోత్సవం

**మల్లాపూర్, మే 06 (జనంసాక్షి)**
మండల కేంద్రంలో శ్రీ అక్క మహంకాళి బీరయ్య కామరాతి కల్యాణ మహోత్సవం,అగ్నిగుండాలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల సంజయ్, మల్లాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్,మాజీ జెడ్పిటిసి సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి, ఎగుర్ల మహిపాల్,కంచె చిన్న అంజయ్య, ఎగుర్ల మధు, శంబు మల్లేష్, బిక్షపతి, శ్రీశైలం,వార్డు సభ్యులు ముష్కరి రమేష్, అల్లె లత,- చంద్రయ్య, కొంపల్లి రాకేష్, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన ఎంపీడీఓ , సర్పంచ్ తోట శ్రీనివాస్



**మల్లాపూర్, మే06(జనంసాక్షి)**
మండలంలోని రాఘవపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు వేసవిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున సర్పంచ్ తోట శ్రీనివాస్ మండల ఎంపీడీఓ అల్వాల శ్రీకాంత్ తో కలిసి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య, కార్యదర్శి మోహన్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ మద్దెల నర్సయ్యలు పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలి

### ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్

**బోయిన్ పల్లి మే 06 (జనంసాక్షి)**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి ధాన్యం కొనుగోలు చేయాలని బోయినపల్లి ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అధికారులు కోరారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు బుధవారం సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ లో జిల్లా సివిల్ సప్లై అధికారి బుచ్చి బాబు , సివిల్ సప్లై జిల్లా మేనేజర్ నరసింహ, ట్రాన్స్పోర్ట్ ఇన్చార్జిలను కలిసి బోయిన్పల్లి మండలంలో రైతులకు ఇబ్బందులు కలగ కుండా మండలంలోని రైస్ మిల్లుల లో ధాన్యం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని అలాగే ఎక్కువ మొత్తంలో ట్రాన్స్పోర్ట్ లారీలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట ఏ ఏం సి వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొప్పుల నగేష్ లు ఉన్నారు.

## రైతుల సేవకు పున:రంకితమవుతా..!

రాష్ట్ర ప్రభుత్వం, సహకార శాఖ కమిషనర్, జిల్లా సహకార అధికారి ఉత్తర్వులు జారీ చేశారన్నారు.. ఈ మేరకు సింగిల్ విండో కార్యాలయంలో సంఘ మానిటరింగ్ అధికారి కె.అనిల్ కుమార్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ సమక్షంలో పర్సన్ ఇన్ చార్జిగా కొత్త శ్రీనివాస్, డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించారు. పర్సన్ ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టడం ఆనందదాయకంగా ఉందని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, డైరెక్టర్లు అన్నారు. ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు నాయకత్వంలో సహకార సంఘ అభివృద్ధికి, రైతుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షులు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు ఆకుల రాజబాపు,పెద్దిరాజు ప్రభాకర్, రావికంటి సతీష్ కుమార్,సిరిమూర్తి ఓదెలు,లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి, ఉడుత మాధవి, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

### గోశాలను సందర్శించిన

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

**బోధన్, మే 6 ( జనంసాక్షి ) :**
కొన్ని రోజుల క్రితం అగ్నిప్రమాదం జరిగిన బోధన్ గోశాలను బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదంలో జరిగిన నష్టాన్ని అక్కడి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిస్థితిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన మేడపాటి ప్రకాశ్ రెడ్డి గోశాల పునర్నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. వారి వెంట జిల్లా ఉపాధ్యక్షులు కందగట్ల రాంచందర్, పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### యూనియన్ బ్యాంకులో

## ఉచిత వైద్య శిబిరం

గోదావరిఖని, జనంసాక్షి:
కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం గోదావరిఖని, విద్యానగర్ బ్రాంచ్ యూనియన్ బ్యాంకులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మంది ఉద్యోగులు, సిబ్బంది, కష్టమర్లకు ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేసి, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. పరిశుభ్రత పాటిస్తూ కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సీజనల్ వ్యాధులు దరిచేరవని సూచించారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ కిరణ్ మాట్లాడుతూ... యూనియన్ బ్యాంక్ ఉద్యోగులు, సిబ్బంది, కస్టమర్లు, వారి కుటుంబ సభ్యులకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఎం. నిరంజన్, ఉద్యోగులు, సిబ్బంది, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను పెంచాలి

### ○రైస్ మిల్లుల్లో ధాన్యం వేగంగా అన్ లోడింగ్ చేయాలి

### ○హమాలీల సంఖ్య పెంచాలి:కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలన

**బోయినపల్లి మే 06 (జనంసాక్షి)**
జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీల సంఖ్యను పెంచాలని కాంట్రాక్టర్ ను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామం, వేములవాడ అర్బన్ మండలం అనుపురంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం పరిశీలించారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది? ఎంత కొనుగోలు చేశారు? రైస్ మిల్లులకు ఎంత తరలించారు? తదితర విషయాలపై ఆరా తీశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకానికి అనుగుణంగా లారీలు సమకూర్చాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రైతులకు వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉందని, ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. బోయినపల్లి మండలం జెగ్గారావుపల్లి గ్రామంలోని సుహాస్ రైస్ మిల్లును జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం నిలువలు, అన్ లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు హమాలీల సంఖ్య వెంటనే పెంచాలని, కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వేగంగా అన్ లోడింగ్ వేగంగా చేయించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఆన్లైన్ ఎంట్రీని పూర్తి చేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించిన రైతుల ఖాతాల్లో డబ్బులు వేగంగా జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు.లారీల ట్రాన్స్పోర్ట్ లు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా వాహనాలను సమకూర్చాలని ధాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ షరీఫుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ ను చందుపట్ల సునీల్ రెడ్డి, నాయకులు బుధవారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిన్న రాత్రి అకాల వర్షానికి నష్ట పోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యం నిల్వలు ఉన్న మార్కెట్ లో ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం, 45 రోజులుగా రైతులు మార్కెట్లో పడిగాపులు కాస్తున్న ఎందుకు కాంటాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయడం లేదని, కేంద్ర ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరించిన కూడా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వదలడం లేదని విమర్శించారు. రానున్న రోజుల్లో మరిన్ని వర్షాలు వలన రైతులు మరింత వెంటనే కాంటాలు ఏర్పాటు చేసి తేమశాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేసి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని బిజెపి పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్, బోగోజు శ్రీనివాస్, రాపర్తి సంతోష్, పట్టణ అధ్యక్షులు సబ్బాని సంతోష్, పట్టణ జనరల్ సెక్రెటరీలు సామల అశోక్, ఎడ్ల సాగర్, మండల ఎస్సి మోర్చా అధ్యక్షులు కారంగుల రాజశేఖర్, సీనియర్ నాయకులు బోయిని నారాయణ, వోజ్జల మురళి కృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీరామోజు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# జాన్కంపేట్ సహకార సంఘం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మిద్దె నరేందర్



**ఎడపల్లి, మే 6 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా బుధవారం మిద్దె నరేందర్ తిరిగి బాధ్యతలు చేపట్టారు. కొన్ని నెలల క్రితం సొసైటీ పాలక వర్గాలను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసి పర్సనల్ ఇన్చార్జిలుగా అధికారులను నియమించిన విషయం తెలిసిందే. ఈ నియామకం చెల్లదని, సొసైటీ రాష్ట్ర పాలకవర్గాలు కలిసి హైకోర్టుకు వెళ్లారు. నాలుగు నెలల 14 రోజులు సుదీర్ఘంగా హైకోర్టులో వాదనలు వినిపించిన అనంతరం గౌరవ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చట్ట విరుద్ధమని కేసును కొట్టివేస్తూ తిరిగి పాత సొసైటీ పాలకవర్గాలను యధావిధిగా కొనసాగించాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో రాష్ట్రంలో గల అన్ని సొసైటీ చైర్మన్ల తో సహా పాలకవర్గ సభ్యులు తిరిగి బాధ్యతలు చేపట్టారు. కోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా డిసిఓ ఇచ్చిన ఆర్డర్ ప్రకారం నేడు జానకంపేట్ సొసైటీ చైర్మన్ గా మిద్దె నరేందర్ మరియు పాలకవర్గం ఇప్పటివరకు కొనసాగిన పి ఐ సి పర్సనల్ ఇన్చార్జ్ ఎస్. సరళా దేవి నుండి తిరిగి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ మిద్దె నరేందర్ మాట్లాడుతూ, రైతులు, సంఘ సభ్యులు సమస్యల పరిష్కారం కొరకు మరింత అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. సంఘ సభ్యులు గ్రామ పెద్దలు మాజీ ప్రజా ప్రతినిధులు మా పాలకవర్గానికి పూర్తి మద్దతు ఇచ్చి సహకరించాలని చైర్మన్ నరేందర్ కోరారు.





# రైతుల అభివృద్ధి కోసంనిరంతరం కృషి చేస్తా

## సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్

**బోధన్, మే 6 (జనంసాక్షి) :** రైతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్ స్పష్టం చేశారు. బుధవారం కోర్టు ఆదేశాల మేరకు తిరిగి సహకార సంఘం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సహకార సంఘం అభివృద్ధిలో రైతుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. రైతు సంక్షేమం కోసం సాలూర సహకార సంఘం ఎప్పుడు ముందుంటుందని ఆయన వివరించారు. ప్రస్తుతం రైతులు పండించిన ధాన్యం మొక్కజొన్న పంటను వెంటనే తరలించే విధంగా ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సహకారంతో సంఘం అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి రైతుల నమ్మకాన్ని కాపాడుతానని సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సహకార సంఘం కార్యదర్శి కండెల సంజీవ్, వైస్ చైర్మన్ సందీప్, డైరెక్టర్లు, గ్రామ సర్పంచ్ సొక్కం లావణ్య రవి, ఖాజాపూర్ సర్పంచ్ చింతం నాగయ్య, ఫతేపూర్ సర్పంచ్ నూర్ అహ్మద్, సాలూర క్యాంపు సర్పంచ్ దొండేటి భాస్కర్ రెడ్డి, తగ్గెల్లి సర్పంచ్ అరుణ భూమయ్య, నాయకులు అల్లె రమేష్, డిస్కో సాయిలు, చిద్రపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు నీడ, మంచినీరు తప్పనిసరి

## మధ్యాహ్నం వరకే పని వేళలు

### ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన సాలూర ఎంపీడీవో శ్రీనివాస్



**బోధన్, మే 6 ( జనంసాక్షి ) :** సాలూర మండల కేంద్రంతో పాటు సాలూరు క్యాంపులో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను బుధవారం సాలూరు మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ పరిశీలించారు. ప్రస్తుత ఎండా కాలంను దృష్టిలో పెట్టుకొని కూలీలకు మంచినీటి సౌకర్యంతో పాటు నీడ సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కూలీలకు పని కల్పించడంతోపాటు కూలీ సైతం సకాలంలో అందే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎండ వేడిమి అధికంగా ఉన్నందున ఉపాధి హామీ పథకం కూలీలు ఉదయం నుండి మధ్యాహ్నం వరకే పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. ఆయన వెంట సాలూర ఫీల్డ్ అసిస్టెంట్ సయ్యద్, ఉపాధి హామీ పథకం కూలీలు ఉన్నారు.

**ఈనెల 8వ తేదీన ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల ఎంపిక**

కాగా ఈనెల 8వ తేదీన ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయనున్న రుణాలకు లబ్ధిదారులను సాలూర మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించే ముఖాముఖి సమావేశంకు హాజరుకావాలని ఎంపీడీవో శ్రీనివాస్ కోరారు. ఇందులో బ్యాంకు అధికారులు పాల్గొనడం జరుగుతుందని అందువల్ల దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆయన కోరారు.

# వైవిధ్యమైన పంటలతోనే రైతుకు మేలు

## రైతు వేదికలో ఘనంగా రైతు వారోత్సవాలు

## ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించిన ఏఎంసీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్



**బోయినపల్లి, మే 06 (జనంసాక్షి)** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు వారోత్సవాలను వైభవంగా నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన కీలక ప్రసంగం చేశారు. తొలుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిన సందేశాన్ని రైతులకు చదివి వినిపించారు. అనంతరం చైర్మన్ ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ.. రైతులు ఏటా ఒకే రకమైన పంటలు వేయడం వల్ల భూమిలో సహజ సిద్ధమైన పోషకాలు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల పెట్టుబడి పెరుగుతుందే తప్ప ఆశించిన దిగుబడి రావడం లేదని పేర్కొన్నారు.ప్రత్యామ్నాయం వరి, పత్తికి బదులుగా పప్పు దినుసులు, వేరుశనగ వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు.రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, ఒక్కసారి పెట్టుబడి పెడితే 30 ఏళ్ల పాటు స్థిరమైన ఆదాయం పొందవచ్చని వివరించారు. ఇతర పంటలతో పోలిస్తే ఇందులో రిస్క్ తక్కువ, లాభం ఎక్కువగా ఉంటుందని రైతులకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, సకాలంలో విత్తనాలు, ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నామని ఎల్లేష్ యాదవ్ తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిత్యం రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన పలువురు ఆదర్శ రైతులను అధికారులు, నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, సర్పంచ్ నల్లమోహన్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ మహేందర్ రెడ్డి, కేడీసీసీ మేనేజర్, మార్కెట్ కార్యదర్శి రమణ, ఏఈఓ శ్రీదేవి, ఏఎంసి డైరెక్టర్లు మెరుపుల మహేష్, అద్దంకి రమేష్, బాలగోని వెంకటేష్, అనుముల హరికృష్ణ, రోమల అజయ్, నీరటి మహేష్ మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# హై కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు పదవి బాధ్యతలు చేపట్టిన చైర్మన్ తన్నీరు బాబురావు



**ముస్తాబాద్ మే 6 ( జనంసాక్షి):** హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు బుధవారం ముస్తాబాద్ మండలం పోతుగల్ సహకార సంఘం పాత పాలకవర్గం తిరిగి బాధ్యతలు స్వీకరించింది. ఈ సందర్భంగా సహకార సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ తన్నీరు బాపురావు అధికారికంగా చార్జ్ తీసుకున్నారు. ఆయనతో పాటు పాలకవర్గ సభ్యులు కట్ట బాపురావు, గంభీరావుపేట బాలమల్లు,అయినేని వెంకటరెడ్డి,అవునూరు సతీష్ చందర్, గన్నే నర్సింలు, సీఈవో జంగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ తన్నీరు బాపురావు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, రైతులకు మెరుగైన సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సీఈవో జంగ కృష్ణ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు పై సమీక్ష చేయడం జరిగింది బంధనకల్ గన్నవారిపల్లె , సేవలాల్ తండా ఈ మూడు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 11వేల క్వింటాళ్లు ధాన్యం సేకరించడం సేకరించి జరిగిందని తెలిపారు. పాలకవర్గ సభ్యులు కూడా మాట్లాడుతూ, సభ్యుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని సహకార సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని అన్నారు.

## ఈనెల 10న, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాగ్రహ సభను విజయవంతం చేయండి: మీస అర్జున్ రావు

### కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల రూరల్ కార్యవర్గ సమావేశం



**సుల్తానాబాద్,వద 06(జనంసాక్షి) :** ఈనెల 10న, హైదరాబాదులోని జింఖానా గ్రౌండ్లో జరిగే, ప్రధాని నరేంద్ర మోడీ ప్రజాగ్రహ సభకు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఉమ్మడి జిల్లా బిజెపి అధ్యక్షులు మీస అర్జున్ రావు, బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మీస, అర్జున్ రావు, కందుల శ్రీనివాస్, మాట్లాడుతూ, దేశంలో కనీ ,విని, ఎరుగని రీతిలో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో పర్యటించి, దాదాపు 7వేల కోట్ల రూపాయలతో జరిగే అభివృద్ధి పనులకు,స్థాపన చేస్తారని తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా అనేక రంగాల్లో ఎంతో పురోగతి సాధిస్తుంటే, ప్రతిపక్ష పార్టీల నాయకులు 8 మంది ఎంపీలు ఉండి ఏమి అభివృద్ధి చేయటం లేదని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం కళ్ళకు అద్దం కట్టినట్టు కనపడుతుందని అర్జున్ రావు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాలలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలలో బిజెపి అధికారంలోకి వస్తుందని వారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.సుల్తానాబాద్ మండల భారతీయ జనతా పార్టీ రూరల్ కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజలతో మరింత సాన్నిహిత్యం పెంపొందించే అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగాబీజేపీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు మీస అర్జున్ రావు, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నబిన్, ఆదేశాల మేరకు ప్రతి నెల మొదటి వారంలో మండల కార్యవర్గ సమావేశం ఏర్పటు చేసి భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించడం జరుగుతుందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మూడవ సారి ప్రధానిగా అయిన తరువాత మొట్ట మొదటి,సారిగా తెలంగాణ వస్తున్న సందర్భంగా ఈ నెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, దాదాపు రూ.7000 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన అనంతరం నిర్వహించనున్న ప్రజాగ్రహ సభను ఘన విజయవంతం చేయాలని నిర్ణయించారు.ఈ భారీ సభకు మండలంలోని అన్ని నాయకులు, కార్యకర్తలు, యువమోర్చా, మహిళా మోర్చా సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి బూత్ స్థాయిలో సమన్వయం చేసుకుని ప్రజలను సమీకరించాలని సమావేశంలో తీర్మానించారు.కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి, బీజేపీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి కొల్లూరి సంతోష్ కుమార్, ఉపాధ్యక్షులు దొంగల శ్రీనివాస్ రెడ్డి, వీరగోని కిరణ్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మెండే శంకరయ్య,వడ్లకొండ శశి వర్ధిన్, పొన్నం శ్రీనివాస్,ఆకుల శ్రీనివాస్, మెంగాని రామకృష్ణ, సుద్దాల రాంచంద్రం,దాసరి చందు,పటేల్, సాయి,పెరక రమేష్,తదితరులు పాల్గొన్నారు.




## గెలుపే లక్ష్యంగా క్రీడల్లో రాణించాలి

### - సెమీఫైనల్ మ్యాచ్ ప్రారంభించిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్

**సుల్తానాబాద్,మే 06(జనంసాక్షి) :** యువత గెలుపే లక్ష్యంగా క్రీడల్లో రాణించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ అన్నారు. బుధవారం,సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీ.శే. అల్లాడి అరవింద్ రావు స్మారకార్థం నిర్వహిస్తున్న సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి. టోర్నమెంట్ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌ను బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు.అమీరిశెట్టి రాకేష్, అంతటి లక్ష్మణ్,ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్,పదవ వార్డ్ మాజీ కౌన్సిలర్ అరుణ బాపురావు, దున్నపోతుల మధు ,ఆర్గనైజర్లు దేశెట్టి సందీప్, క్రాంతి, సీనియర్ క్రీడాకారులు సంజీవ్, అజ్జు హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. రాహిల్ కింగ్స్, అమ్ములు ,గ్యాంగ్స్ ఆఫ్ గ్రౌండ్ జట్ల మధ్య జరిగిన ఈ సెమీఫైనల్ మ్యాచ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, సుల్తానాబాద్ లో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందని అన్నారు. క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడతాయని, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు ఇవి తోడ్పడతాయని పేర్కొన్నారు.టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న టోర్నమెంట్ స్పాన్సర్ గర్రెపల్లి సింగిల్ విండోమాజీ చైర్మన్ జూపల్లి సందీప్ రావు ను, నిర్వాహకులను మనోజ్ గౌడ్ అభినందించి, భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో పోటీలు నిర్వహించాలని సూచించారు.ప్రేక్షకుల కేరింతల మధ్య మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగగా,మే7వ తేదీ గురువారం జరిగే ఫైనల్ మ్యాచ్ కోసం క్రీడాభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు చోటేది?

### దామోదర్ రావుకు, నామినేటెడ్ పదవులలో న్యాయం జరిగేనా?

- ○ పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్న దామోదర్ రావు. చేజారిన మార్కెట్ చైర్మన్!!!
- ○ సింగిల్ విండో చైర్మన్ గా అవకాశం దక్కేనా? దిక్కు తోచని స్థితిలో సీనియర్ కాంగ్రెస్ నేతలు!!
- ○ కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతోంది!!!



**సుల్తానాబాద్,మే 06(జనంసాక్షి) :** 10 సంవత్సరాల తరువాత తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సీఎంగా రేవంత్ రెడ్డి పరిపాలన మూడు సంవత్సరాలు దగ్గరకు వస్తున్న తరుణంలో, సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలకు తగిన గుర్తింపు లభించక, నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత లేక సతమతమవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తున్న నాయకులకు నామినేటెడ్ పదవులు దక్కడం లేదంటే, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గంలో ఏం జరుగుతుందో అర్థం అవుతుంది. ఒకప్పుడు సుల్తానాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీకి పెట్టింది పేరు. స్వర్గీయ గిట్ల ముకుంద రెడ్డి కాంగ్రెస్ పార్టీలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేశారన్న వాదనలు లేకపోలేదు. కానీ నేడు కాంగ్రెస్ పార్టీలోకి భారీ వలసలు పెరిగిపోయి వివిధ పార్టీల నుండి, కాంగ్రెస్ పార్టీలో చేరడంతో, గ్రూపు రాజకీయాలకు ఆజ్యం,పోయడమే కాకుండా, సీనియర్లకు కనీస గుర్తింపు ఇవ్వకపోగా కనీసం నామినేటెడ్ పదవులలో స్థానం కల్పించకపోవడం సిగ్గుచేటు. మండలంలోని గట్టేపల్లి గ్రామానికి చెందిన ధన్నాయక్ దామోదర్ రావు కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి పనిచేస్తూ వివిధ పార్టీ హోదాలతో పాటు గ్రామ సర్పంచిగా, ఇతరాత్ర పదవులు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయిన, పార్టీలో ఎవరు ఉన్నా లేకపోయినా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పనిచేస్తూ, తన సేవలను కాంగ్రెస్ పార్టీకి అందించారు. అంతేకాకుండా పార్టీ ఆదేశాల మేరకు వివిధ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వస్తుందని ఆశతో ఎదురుచూసినా, వరించలేదు. దామోదర్ రావు ను అడుగడుగునా అనగా దొక్కుతున్నారన్న విమర్శలు లేకపోలేదు. సీనియర్లను కాదని జూనియర్లకు నామినేటెడ్ పదవులు కట్టబెడుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. దామోదర్ రావు రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితుడుగా గుర్తింపు ఉన్నా కూడా, కాంగ్రెస్ పార్టీలో న్యాయం జరుగుత లేదంటే, కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం ఎటువైపు పోతుందో అర్థం అవుతుంది. దామోదర్ రావు కాకుండా ఇంకా అనేకమంది సీనియర్ నేతల ఆవేదన ఎంతో ఉంది. పార్టీలో ఉండి వెళ్ళగక్కక ఓపిక సహనంతో పార్టీలో కొనసాగుతున్నారు. ఒక్కసారి అధికారంలోకి వచ్చామన్న ఆనందం వారిలో ఏమాత్రం లేకుండా పోయింది. ఇకపోతే సుల్తానాబాద్ మున్సిపల్ కు చెందిన అంతటి అన్నయ్య గౌడ్ ఇలాంటి నరకయాతన అనుభవిస్తున్నారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి చిత్తశుద్ధితో ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నాయకుడిగా, యూత్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, పనిచేసి, కాంగ్రెస్ పార్టీ నేతగా ఎదిగి పెద్దపల్లి నియోజకవర్గానికి పెద్ద దిక్కుగా ఉన్నటువంటి అన్నయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీలో తీవ్ర మనోవేదనకు గురవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. వాస్తవంగా అన్నయ్య గౌడ్ ఎమ్మెల్యే అభ్యర్థి అయినా, గౌడ బిసి సామాజిక వర్గానికి చెందిన నేత కావడంతో కాంగ్రెస్ పార్టీలో అణచివేతకు గురవుతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మెల్యే టికెట్ అడిగినా, న్యాయం జరుగుతలేదన్న విమర్శలు ఉన్నాయి.తన స్థాయికి తగ్గ నామినేటెడ్ పదవి దక్కకుండా చేశారన్న, మరో ఆవేదన అన్నయ్య గౌడ్ లో మెదులుతూనే ఉంది. అన్నయ్య గౌడ్ స్వయంగా రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సన్నిహితుడు గా ఉన్నా, మున్సిపల్ చైర్మన్ పదవి దక్కకుండా చేశారన్న విమర్శలు న్నాయి. కాంగ్రెస్ పార్టీలో దిశా దశ, నిర్దేశం చేసే నాయకులకే, పార్టీ పదవులలో అన్యాయం జరగడం జీర్ణించుకోలేకపోతున్నారు.కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం జరగడం లేదంటే కాంగ్రెస్ పార్టీ ఏ వర్గాలను కొమ్ము కాస్తుందో అర్థం అవుతుంది. కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల పార్టీగా చెప్పుకుంటున్న, ఆచరణలో మాత్రం అగ్రవర్ణ పార్టీ పోకడలు ఉన్నాయన్న తీవ్ర విమర్శలు తలెత్తుతున్నాయి. వీరిద్దరికీ మంత్రి శ్రీధర్ బాబు అండదండలు ఉన్నా కూడా కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నా కానీ, న్యాయం జరగడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇక రెండు సంవత్సరాలు అధికారంలో ఉంటుంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల వరకు ఇదే తంతు కొనసాగితే కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతుందో,నన్న ప్రశ్న మొదలవుతుంది. ఇప్పటికైనా వీరిద్దరికీ సముచిత న్యాయం జరుగుతుందా!!! లేక ఇలాగే అణగ ద్రో క్కబడతారా!! అన్న అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికైనా అధిష్టానం పునరాలోచించి, కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు సరైన గౌరవం హోదా కల్పించాలని, నామినేటెడ్ పదవులలో సముచితమైన స్థానం కల్పించాలని పలువురు ప్రజలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు,కార్యకర్తలు కోరుతున్నారు.



# రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

**- మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రైతు వారోత్సవాలు**

**సుల్తానాబాద్,మే 06(జనంసాక్షి) :**
రైతులు ఆరుతడి పంటలపై ప్రధానంగా దృష్టి సారించి అధిక లాభాలు పొందాలని, పాడి డైరీ సాగు ఉత్పత్తులు చేయాలని మార్కెట్ చైర్మన్ ప్రకాశరావు రైతులకు సూచించారు. బుధవారం,స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాలను నిర్వహించగా, ముఖ్యఅతిథిగా హాజరై మార్కెట్ చైర్మన్,ప్రకాశరావు మాట్లాడారు.ఈ సందర్భంగా ముందుగా ముఖ్యమంత్రి సందేశం తెలంగాణ గీతం తో ప్రారంభించి మార్కెట్ విధానం పై ఈనామ్ గోదాం నిలువలపై కొనుగోలు అమ్మకాలపై వివిధ పంటల నాణ్యత ప్రమాణాలపై కనీస మద్దతు ధర మార్కెట్లో ఉన్న వివిధ పరికరాలపై తేమ ధాన్య మారబెట్టే యంత్రాలపై వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రత్యేక కార్యదర్శి నారా మనోహర్ రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి పైడితల్లి మాట్లాడుతూ,యూరియా సాగు, పంటలపై తక్కువ మందులు వాడాలని దాని ద్వారా ఖర్చు తగ్గి, ఆరోగ్యకరమైన తక్కువ మందులు వాడాలని రైతులను కోరారు. అనంతరం,రైతులతో ప్రతిజ్ఞ చేయించారు. పిఎసిఎస్ సుల్తానాబాద్, చైర్మన్,శ్రీ గిరి శ్రీనివాస్ మాట్లాడుతూ, బ్యాంకు విధానాలపై స్వల్పకాలిక దీర్ఘకాలిక రుణాలమంజూరి పై రైతులకు అవగాహన కల్పించారు. కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి క్షేత్రం శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, భూసారంపై తగిన సూచనలు మేలుకువలు మేనేజ్మెంట్ విధానం సాగు విధానాలపై అవగాహన కల్పించారు. మార్కెట్ కమిటీ సభ్యులు కందునూరి పోచన్న బొజ్జ మల్లయ్య అమినోదిన్ ఇల్లందు శ్రీనివాస్ ,ఓదెలు మార్కెట్ సిబ్బంది రైతులు మహిళ రైతులు పాల్గొన్నారు.

## అల్లిపూర్ గ్రామంలో రైతు వార కార్యక్రమం

సుల్తానాబాద్,మే 06(జనంసాక్షి) :
99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో రైతు వారముకార్యక్రమం లో భాగంగా బుధవారం, సుల్తానాబాద్ మండలంలోని అల్లీపూర్ రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల తో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం రామగిరిఖిల్ల శాస్త్రవేత్త వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూసారం భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కల్పిస్తూ, వివిధ పంటలలో సేంద్రియ ఎరువుల వినియోగం వర్మీ కంపోస్టు వంటి ఎరువుల తయారీ విధానంపై రైతులకు అవగాహన సిఫారసు చేసిన ఎరువుల పై అవగాహన కల్పించారు.మండల వ్యవసాయ అధికారి పైడితల్లి భూసార పరిరక్షణ అందరి బాధ్యత అని భూసార పరిరక్షణ ప్రతిజ్ఞ నిర్వహించారు.గ్రామ సర్పంచ్ కోదాటి సాయి కిరణ్, మాట్లాడుతూ రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలని, ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు.ఏ ఈ ఓ, రవితేజ హార్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్ రైతులు పాల్గొన్నారు.



# గంజాయి విక్రేతల అరెస్ట్

◆ పెద్దమ్మ గుడి సమీపంలో పోలీసుల మెరుపు దాడి
◆ 160 గ్రాముల గంజాయి స్వాధీనం



వేములవాడ, మే 6 (జనంసాక్షి):
వేములవాడ పట్టణంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నట్లు డీఎస్పీ శ్రీనివాసులు మీడియాకు వెల్లడించారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ కేసు వివరాలను తెలియజేశారు.డీఎస్పీ కథనం ప్రకారం చెక్కపల్లి రోడ్లోని పెద్దమ్మ గుడి సమీపంలో గంజాయి విక్రయం జరుగుతోందని అందిన సమాచారం మేరకు ప్రత్యేక పోలీస్ బృందం మెరుపు దాడులు నిర్వహించింది. బుధవారం మధ్యాహ్నం ద్విచక్ర వాహనంపై అనుమానాస్పదంగా తిరుగుతున్న నాంపెల్లి గ్రామానికి చెందిన జడల నాగరాజు , వడిచర్ల జాన్ ప్రతాప్ రెడ్డి లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారిని విచారించగా, వేములవాడలోని ఒక వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తేలిందన్నారు. నిందితుల నుండి 160 గ్రాముల గంజాయి విలువ రూ. 8,000 ఒక వివో మొబైల్ ఫోన్, హీరో హెచ్ఎఫ్ డీలక్స్ బైక్ను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న మాదక ద్రవ్యాల నియంత్రణపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. గంజాయి సాగు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని, ఎక్కడైనా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో సీఐ వీరప్రసాద్, ఎస్సైలు ప్రేమానందం, సమీయొద్దీన్, రమేశ్ , ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎకలవ్య గురుకుల పాఠశాలలో సిబిఎస్ఈ ఇంటర్ ప్రవేశాలకు ఆహ్వానం

**ఎల్లారెడ్డిపేట, మే 06, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఏకలవ్య ఆదర్శ ఆవాస పాఠశాలలో సిబిఎస్ఈ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఆహ్వానం చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఫాతిమా తెలుపడం జరిగిందని బుధవారం మండల విద్యాధికారి కృష్ణహరి తెలిపారు. సిబిఎస్ఈ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఆసక్తిగల అభ్యర్తులు నుండి దరఖాస్తు కోరడం జరుగుతుందన్నారు. ఇంటర్మీడియట్లో గ్రూపుల వారిగా ఎంపిసి లో 14, బైపిసిలో 17, సీఈసిలో 8 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులకు పదవ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 6 నుండి 7వ తేది వరకు ఆసక్తి గల విద్యార్థులు ఎల్లారెడ్డిపేట ఎకలవ్య పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి కృష్ణహరి తెలిపారు.



## భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల యాజమాన్యాన్ని చేపట్టాలి

**ప్రొఫెసర్ జయశంకర్ ప్రొఫెసర్లు మాధవి, ప్రీతిక**



**ఎల్లారెడ్డిపేట, మే 06, (జనంసాక్షి) :**
రైతులు పంటలను సాగు చేసేటప్పుడు సేంద్రియ పద్దతులను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన వ్యవసాయ ఉత్పత్తులు పొందవచ్చని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సిరిసిల్ల వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ పి. మాధవి, డాక్టర్ కే ప్రీతిక రెడ్డి రైతులకు సూచించారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాలు సంయుక్తగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పి. మాధవి మాట్లాడుతూ భూసార పరీక్షలు ప్రతి రైతు చేసుకోవాలని, రసాయన ఎరువులను తగ్గించడం వలన చీడ పీడల బెడద కూడా తగ్గుతూ నేల సాగు పెరిగి భౌతిక లక్షణాలు మెరుగుపడుతుందన్నారు. పచ్చి రొట్ట పంటలను వేసుకొని తమ నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తూ, బావి తరాలకు సారవంతమైన నేలలను అందించాలని ఆశించారు. రైతులు వరి పంటలలో సన్న రకాలను సాగు చేయవచ్చని చెప్పారు. ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎమ్ 1638, హెచ్ఎంటి సోనా, జై శ్రీరామ్ వంటి రకాలను సాగు చేయవచ్చు అని సూచించారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి రకాలను పండించి అధిక ఆదాయం పొందవచ్చాన్నారు. డాక్టర్ కే ప్రీతిక రెడ్డి మాట్లాడుతూ జీరో టీల్లజ్ పద్దతిలో వరి మాగానులో మొక్కజొన్న, పెసర, మినుము పంటలను సాగు చేస్తూ సాగు భారం తగ్గి మంచి ఆదాయం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు వ్యవసాయ సంచలకులు ప్రదీప్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సాబేరా బేగం, ప్రాథమిక వ్యవసాయ కమిటీ చైర్మన్ జి. కృష్ణరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జి. రామ్రెడ్డి, వ్యవసాయ అధికారి రాజశేఖర్, ఏఈఓ కె. వెంకటేష్, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పి. ఆదిత్య, కె. మెహెర్, గీతాంజలి, సర్పంచ్, మహిళా రైతులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.